SUNDAY 27 JULY 2025 | THE HANS INDIA | HYDERABAD

# Contemporary legal subjects in undergraduate law curriculum soon

HANS NEWS SERVICE
HYDERABAD



IN response to the rapidly evolving global legal landscape and the increasing influence of technology in law and society, the Telangana State Council of Higher Education (TGCHE) has launched a significant curriculum revision aimed at modernizing undergraduate legal education in the state.

A meeting held at the TGCHE premises on Saturday, chaired by Prof. Balakista Reddy, Chairman of TGCHE, brought together esteemed legal educators, including Prof. Subramanya, Dean of CMR University and former Legal Counsellor to the Kingdom of Bahrain, and Bangaru Laxmi Jasti, Assistant Professor at Mahindra University, to discuss enhancements to the legal education curriculum. Previously, TGCHE had established a subject expert committee composed of Prof. G.B. Reddy and Prof. Vijaya Laxmi from the Department of Law at Osmania University, along with Prof. A.V.N. Rao, former Dean of ICFAI Law School, to review and revise the undergraduate law syllabus. This committee conducted several meetings and consultations with stakeholders and submitted comprehensive recommendations for new, academically relevant courses.

Building on the expert committee's feedback and extensive academic discussions, the Council has decided to incorporate 10 new subjects into the undergraduate law curriculum. This initiative aims to align legal education in Telangana with emerging global trends, national priorities, and the evolving regulatory framework set by the Bar Council of India (BCI).

The new subjects to be added to the undergraduate law curriculum include: 1. Cyber Laws and Cybersecurity;2. Emerging Technologies and Law;3. Law on Transportation;4. Law on Security and Strategic Studies

5. Media and Technology Law;6. Juvenile Justice Act and POCSO;7. Consumer Protection Act;8. International Trade Law;9. Bankruptcy and Insolvency Law and 10. Competition Law.

These additions target critical and rapidly growing areas in legal practice such as cybersecurity, artificial intelligence, e-commerce, insolvency, national security, and cross-border trade. Courts across India increasingly depend on legal professionals to provide expert opinions in these fields, underscoring the urgent need to equip law graduates with specialized and practical knowledge.

During the meeting, Prof. Balakista Reddy emphasized, "Legal education must remain responsive to the complexities of the modern world. The proposed curricular enhancements are not just timely; they are necessary to prepare a generation of legal professionals capable of operating effectively in both national and international legal arenas." This decision reflects the BCI's broader mandate under the Legal Education Rules, 2008 (Schedule II), which calls for periodic curriculum updates to address contemporary issues and challenges. The inclusion of these subjects, though slightly increasing the overall credits, is academically justified and aligns with global best practices in legal education. This reform represents a significant step towards establishing a future-ready legal education system in Telangana—one that is interdisciplinary, forward-looking, and grounded in real-world legal developments.

THE HINDU
Telangana
Sunday, July 27, 2025
HYDERABAD

# Legal curriculum to get 10 new subjects

The Hindu Bureau
HYDERABAD

The Telangana Council of Higher Education will incorporate 10 new subjects into the undergraduate law curriculum to modernise legal education in the State.

The curriculum revision is in line with the "rapidly evolving global legal landscape, the growing influence of technology in law and society, national priorities, and the evolving regulatory framework of the Bar Council of India (BCI)," it said on Saturday.

### Cyber laws

The new subjects are: cyber laws and cybersecurity, emerging technologies and law, law on transportation, law on security and strategic studies, media and technology law, Juvenile Justice Act and POCSO, Consumer Protection Act, International Trade Law, Bankruptcy and Insolvency Law, and Competition Law.

The Council held multiple deliberations with legal experts and academicians by constituting a subject expert committee for the revision.

On Saturday, Council chairman V. Balakista Reddy met legal educators, including CMR University Dean T.R. Subramanya, Bangaru Laxmi Jasti of Mahindra University. Earlier consultations involved G.B. Reddy and Vijaya Laxmi from the Department of Law, Osmania University, and former Dean, ICFAI Law School, A.V.N. Rao.


The decision to revise the curriculum is also BCI's broader mandate under the Legal Education Rules, 2008 (Schedule II), which calls for periodic curriculum updates to reflect contemporary issues and challenges. The inclusion of these subjects, though marginally increasing overall credits, is academically justified and aligned with global best practices in legal education, the Council explained.

ఈనాడు ఆదివారం జులై 27, 2025

# రెండో విడత కౌన్సెలింగ్‌కు 30,941 బీటెక్ సీట్లు

## • తొలి విడతలో 59,980 సీట్లు భర్తీ

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్‌కు 30,941 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తొలి విడతలో 59,980 సీట్లు భర్తీ కాగా... దాదాపు 23 వేల సీట్లు మిగిలిపోయాయి. తాజాగా అదనపు సీట్లను మంజూరు చేయడంతో భర్తీకాని సీట్ల సంఖ్య పెరిగింది. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు ఆదివారం వరకు మాత్రమే గడువుంది. తొలి విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన వారు అంతకంటే మెరుగైన కళాశాల/బ్రాంచి కోసం ఆప్షన్లు ఇచ్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రెండో విడతలో కొత్త సీటు దక్కితే... తొలి విడతలో వచ్చిన సీటు ఉండదు. ఆ సీటు మరొకరికి కేటాయిస్తారని అధికారులు తెలిపారు. రెండో విడత సీట్లను ఈ నెల 30న, లేదంటే



ఆలోపు కేటాయిస్తారు.

### మొత్తం 48 కోర్సులు

ఇప్పటివరకు 47 ఇంజినీరింగ్ కోర్సులుండగా తాజాగా వాటి సంఖ్య 48కి చేరింది. ఈసారి ఒక ప్రముఖ కళాశాలలో రోబోటిక్స్ అండ్ ఏఐ అనే కోర్సును ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో కన్వీనర్, బీ-కేటగిరీ కలిపి మొత్తం 1,16,877 బీటెక్ సీట్లున్నాయి. తొలి విడతలో ఆ సంఖ్య 1,07,444 మాత్రమే.

**తాజాగా కన్వీనర్ కోటాలో వివిధ బ్రాంచీల్లో అందుబాటులో ఉన్న సీట్లు**

| కోర్సు | సీట్లు | కోర్సు | సీట్లు |
|---|---|---|---|
| సీఎస్ఈ | 9,281 | ఏఐ అండ్ డేటా సైన్స్ | 417 |
| ఐటీ | 930 | ఈసీఈ | 4,501 |
| సీఎస్ఈ(ఏఐ-ఎంఎల్) | 4,42 | ఈఈఈ | 2,511 |
| సీఎస్ఈ(డేటా సైన్స్) | 2,595 | సివిల్ | 1,719 |
| సీఎస్ఈ(సైబర్) | 612 | మెకానికల్ | 1,878 |

హైదరాబాద్, ఆదివారం 27 జూలై 2025

నమస్తే తెలంగాణ

# కొత్త సీట్ల అనుమతుల వెనుక డీల్

- బీటెక్‌లో 9,433 కొత్త సీట్లకు గ్రీన్‌సిగ్నల్
- నిరుడు అసలే అనుమతులివ్వని సర్కారు
- ఇప్పుడేమో కొన్ని కాలేజీలకే అనుమతులు
- కాలేజీల లాబీయింగ్‌కు తలొగ్గిన సర్కారు

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ) : 'ఇంజినీరింగ్‌లో కొత్త సీట్లకు అనుమతులిచ్చేదే లేదు. ఆఖరికి కోర్సుల విలీనానికి ఒప్పుకోం. కోర్సుల కన్వర్షన్‌కు కూడా అంగీకరించం'. ఇష్టమొచ్చినట్టు ఇది బీటెక్ సీట్ల పెంపులో నిరుడు సర్కారు అవలంబించిన విధానం. ఫలితంగా నిరుడు 7వేల బీటెక్ సీట్లకు గండి పడింది. ఆఖరుకు పాత సీట్లను ఇవ్వమన్నా.. కుదరదు. వీలుపడదని చెప్పేసింది. అసలు.. కొసరు సీట్లు కూడా పోయాయి. కానీ, ఈసారి పాత ప్రమాణాలకు పాతరేసింది. రాత్రికి రాత్రే 9,433 కొత్త సీట్లకు అనుమతిచ్చింది. కొన్ని ప్రముఖ కాలేజీల్లోనే సీట్ల పెంపునకు పచ్చజెండా ఊపింది. సీట్లు పెరిగిన వాటిల్లో వీఎన్నార్ విజ్ఞానజ్యోతి, ఎంవీఎస్సార్, సీవీఆర్, మాతృశ్రీ తదితర కాలేజీలున్నట్టు సమాచారం. కొన్ని కాలేజీలపై పగపట్టడం, కొన్ని కాలేజీలకు సడలింపునివ్వడం చర్చనీయాంశమైంది.

## సుప్రీం కోర్టుకెళ్లినా..

2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని 14 ఇంజినీరింగ్ కాలేజీలు కోర్సుల కన్వర్షన్, మెర్జర్‌కు దరఖాస్తు చేసుకున్నాయి. మరికొన్ని కాలేజీలు సీఎస్ఈలో కొత్త సీట్లకు అనుమతులివ్వాలని కోరాయి. ఈ సీట్లకు జేఎన్టీయూ ఎన్వోసీ జారీచేయగా, ఏఐసీటీఈ కూడా అనుమతులిచ్చింది. కానీ సర్కారు మొండికేసింది. అనుమతులివ్వమన్నది. దీంతో 14 కాలేజీల్లోని 7వేల సీట్లు రద్దయ్యాయి. దీనిపై కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. తీర్పు అనుకూలంగా రాకపోవడంతో ఆ తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లాయి. అక్కడ ప్రముఖ న్యాయవాదుల ద్వారా, సర్కారు వాదనలు వినిపించింది. రూ.కోట్లు ఫీజుల రూపంలో చెల్లించింది. ఇది చూసినవారంతా ఆశ్చర్యపోయారు.

## సీట్ల విక్రయానికి సింహద్వారాలు

తాజాగా 9,433 కొత్త సీట్లకు సర్కారు అనుమతినిచ్చింది. దీంతో బీటెక్ సీట్లు ఇది వరకు 1,07,444 సీట్లుండగా, ఈ సీట్ల పెంపుతో సీట్ల సంఖ్య 1,16,877కు చేరింది. ఒక్క సీఎస్ఈ, సీఎస్ఈ అనుబంధ బ్రాంచీల్లోనే 6,810 సీట్లు పెరగడం గమనార్హం. కన్వీనర్ కోటాలో 90,921 సీట్లకు మొదటి విడతలో 59,880 సీట్లు భర్తీ అయ్యాయి. 30,941సీట్లను రెండో విడతలో భర్తీచేస్తారు. కాగా, రాష్ట్రంలో మొత్తం సీట్లలో 72% సీఎస్ఈ, సీఎస్ఈ అనుబంధ బ్రాంచీలవే ఉన్నాయి. తాజాగా అనుమతులిచ్చిన 9,433 సీట్లలోనూ సీఎస్ఈ సీట్లున్నాయి. ఈ సీట్లు పెరిగితే యాజమాన్య కోటా సీట్లు కూడా పెరుగుతాయి. సర్కారు వారే ఆయా సీట్లను అమ్ముకోవడానికి సింహద్వారాలు తెరిచినట్టు అయ్యింది. ఈ సీట్ల పెంపుకోసం కొన్ని కాలేజీలు పెద్ద ఎత్తున లాబీయింగ్ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ లాబీయింగ్‌కు తలొగ్గే సర్కారు 9,433 కొత్త సీట్లకు అనుమతులిచ్చినట్టు తెలిసింది. దీని వెనుక భారీ తతంగం జరిగినట్టు.. సీట్ల పెంపు వెనుక బిగ్ డీల్ కుదిరినట్టు.. పెద్ద మొత్తంలో చేతులు మారినట్టు ప్రచారం జరుగుతున్నది.